క్లుప్తంగా

రేపు రైతు శిక్షణ శిబిరం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని మదుమూరు కొండా ఫామ్స్‌లో ఈ నెల 7న రైతు శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు రంగసముద్రం పంచాయతీ కుర్రావాండ్లపల్లికి చెందిన ఎన్ఆర్ఐ కొండా నరేంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లోని రైతులు, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా సయ్యద్ ఖాదర్‌వల్లి దర్గా ఉరుసు

మదనపల్లె సిటీ: స్థానిక దక్నీపేటలోని హజ్రత్ సయ్యద్ ఖాదర్‌వల్లి దర్గా ఉరుసు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉరుసు పురస్కరించుకుని దర్గాను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. స్థానిక దక్నీపేటలోని ఇలియాస్ ఇంటి వద్ద నుంచి గంధం ఊరేగింపుగా దర్గాకు చేరింది. హిందూ,ముస్లిం సోదరులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి చక్కర, తీపి పదార్థాలను చదివింపులు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. శనివారం తహలీల్ ఫాతెహాతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

ఎస్టీయూ మండల కమిటీ

నిమ్మనపల్లె : స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ్లబురుజు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సి.జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యర్రాతివారిపల్లె పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బి.మోహన్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకలమధుసూధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎ.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎస్.ఇబ్రహీం, ఆర్థిక కార్యదర్శిగా సి.గురుమూర్తితో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

పెద్దతిప్పసముద్రం: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లను తరలిస్తున్న ఓ మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీంద్ర బాబు శుక్రవారం తెలిపారు. ములకలచెరువులోని ఉమా శంకర్ కాలనికి చెందిన మంజులత (37) కర్ణాటక రాష్ట్రం నుంచి 18 మద్యం ప్యాకెట్లను తరలిస్తుండగా మల్లెల చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

మదనపల్లె : అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్‌చేసి కేసు నమోదుచే సినట్లు తాలూకా సీఐ ఎస్.శేఖర్ తెలిపారు. కర్నాటకలోని చింతామణికి చెందిన మునివెంకటప్ప కుమారుడు కే.ఎం.హరీష్(34) అక్రమంగా రెండు మ్యాన్షన్ హౌస్ ఫుల్‌బాటిల్స్ తీసుకువస్తుండగా, చీకలబైలు చెక్‌పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకుని రూ.2,500 విలువచేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పెద్దమండ్యం: మండలంలో 60 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని శుక్రవారం ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయుడు తెలిపారు. మండలంలోని బండ్రేవు కొత్తపల్లెకు చెందిన నాగభూషణ, రమణయ్యలు మద్యం బాటిళ్లు తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చెక్‌పోస్టు రికార్డుల తనిఖీ

పెద్దతిప్పసముద్రం: మండల సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను శుక్రవారం మదనపల్లి డీఎస్పీ కేశప్ప పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అసాంఘిక కార్యాకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రధానంగా ఎన్నికల సమయం ముంచుకొస్తుండటంతో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని, గ్రామాల్లో ఎవరైనా గొడవలకు ప్రేరేపించినా, అల్లర్లకు పాల్పడినా కేసులు నమోదు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్ఐ రవీంద్ర బాబులకు సూచించారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

మదనపల్లె : జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ వలీబాషు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం వెనుక వేపున కొందరు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.8,100 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు.

ప్రశాంతంగా ఇంటర్వ్యూలు

మదనపల్లె : మదనపల్లె డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మదనపల్లె, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, వాల్మీకిపురం ఐసీడీయస్ ప్రాజెక్ట్ పరిధిలో 10అంగన్‌వాడీ కార్యకర్తలు, 23 హెల్పర్స్, 2 మినీ అంగన్‌వాడీ కార్యకర్త ఖాళీలకు 60 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూలకు 58 మంది హాజరయ్యారు. ఆర్డీఓ ఎం.ఎస్.మురళి, ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ శశికళ, డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీ, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

పీలేరు రూరల్ : గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని యర్రగుంటపల్లె పంచాయతీ నెట్టిబండ కాలనీలో శాంతిభద్రతలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు

- రైతాంగ ప్రాజెక్టులను అడ్డుకున్న ద్రోహి
- టీడీపీ కార్యకర్తలు బాబును నిలదీయాలి
- తంబళ్లపల్లె అభివృద్ధిలో 10శాతం కుప్పంలో లేదు
- బి.కొత్తకోట సభలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆగ్రహం



బి.కొత్తకోట : మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట : కరువుకు నిలయమైన నియోజకవర్గానికి సాగు, తాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చి పనులు చేయిస్తుంటే కడుపుమంటతో కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్న రైతాంగ ద్రోహి చంద్రబాబని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బి.కొత్తకోట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలు పంపిణీ సభ జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ హంద్రీనీవా-గాలేరు-నగరి ప్రాజెక్టుల అనుసంధాన పనులు, ముదివేడు సమీపంలో రెండు టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను చంద్రబాబు అడ్డుకోవడంతో 13 టీఎంసీల కృష్ణా జలాల తరలింపు ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేష్‌కు ధైర్యముంటే తంబళ్లపల్లె లేదా పుంగనూరు నుంచి పోటి చేయాలని సవాల్ చేశారు. నియోజకవర్గానికి 10వేల ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయిస్తే మొదట టీడీపీ కార్యకర్తలకే పంపిణీ చేశామని గుర్తు చేశారు. గత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో పైసా ఖర్చు లేకుండా ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయని, తద్వారా తంబళ్లపల్లెకు గుర్తింపు లభించిందన్నారు. విద్యుత్ సరఫరా మెరుగు కోసం చేపట్టిన చర్యలతో ఇబ్బందులు మాయమైనట్టు చెప్పారు. గత ఎన్నికల్లో చంద్రబాబు పసుపుకుంకుమ సొమ్ము ఇచ్చేముందు టీడీపీ స్టిక్కర్ అంటించుకుని పార్టీలో చేరాలని ఒత్తిడి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు సీఎం జగన్ పథకాలు అమలు చేస్తున్నా జగన్ స్టికర్ వేసుకోమని చెప్పడం లేదు, చెప్పినట్టు పింఛన్ రూ.3వేలు ఇస్తున్నామన్నారు. రూ.23 కోట్లతో స్టేట్‌బార్డర్ డబుల్‌రోడ్డు మంజూరు చేయిస్తే సాంకేతిక కారణాలతో పనుల్లో జాప్యం జరిగిందని, దీనికే రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలపడం న్యాయమా అని ప్రశ్నించారు. తంబళ్లపల్లెలో జరిగిన అభివృద్ధివల్ల రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. కుప్పంలో ఈ అభివృద్ధిలో పది శాతం జరగలేదన్నారు. పనిచేస్తే విశ్వసించాలి, మెచ్చుకోవాలి కాని విమర్శిస్తారా అని నిలదీశారు. 900 ఓటర్లకే గ్రామ సచివాలయం ఏర్పాటు చేయించానని, మరెక్కాడ ఇలా సాధ్యం కాలేదన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజల ఆదరణ, రుణం జన్మలో తీర్చుకోలేనని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు రూ.3వేల పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో డీఎల్‌డీఓ లక్ష్మీపతి, కమిషనర్ పీఆర్. మనోహర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్, మండల కన్వీనర్ ఎస్.ప్రదీప్‌రెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ నరసింహారెడ్డి, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, ఎంపీడీఓ శంకరయ్య, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌వి కుటిల రాజకీయాలు

పెద్దతిప్పసముద్రం : స్వార్థ రాజకీయాల కోసం కలసి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా విడదీసిన పాపం మాజీ సీఎంలు కిరణ్, చంద్రబాబుదేనని తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆరోపించారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ సీఎంల వల్లే రాష్ట్రం సర్వ నాశనం చేయడంతో పాటు జిల్లాకు చెడ్డ పేరు తెచ్చారని మండి పడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బాబు, లోకేష్‌లు కుటిల రాజకీయాలు చేస్తున్నారన్నారు. అంతేగాక కోర్టుల్లో కేసులు పెట్టి ప్రాజెక్టులు ఆపించిన ఘనత బాబుకే దక్కిందని అసహనం వ్యక్తం చేశారు. లోకేష్‌కు రాజకీయ పరిపక్వత లేని నాయకుడని ఇతరులు రాసిచ్చిన స్క్రిప్ట్‌లను చదివే వ్యక్తి అన్నారు. దమ్ముంటే తంబళ్ళపల్లి, పుంగనూరులో పోటీ చేసి గెలవాలని చంద్రబాబు, లోకేష్‌లకు సవాల్ విసిరారు. కుప్పంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలిపించుకోలేని బాబు తమ కుటుంబంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఏపీ వైపు చూస్తూ సీఎంను ఆదర్శంగా తీసుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే పిల్లలకు ట్యాబ్‌లను అందజేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహ మూద్, శివన్న, డ్రిప్ రమణ, సుబ్బరాం, గణపతిరెడ్డి, శోభా, శంకర్, అనిత, కేవీ రమణ, ఖాదర్‌వలి, తమక శంకర్, కార్యం చంద్ర, రియాసత్ అలీఖాన్, సుబ్రమణ్యంరెడ్డి, సురేంద్ర గౌడ్, ఆసిఫ్, బాబు, విద్యాసాగర్, గిరిధర్‌రెడ్డి, నారాయణ, ప్రేమలత, ఉత్తన్న పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పింఛన్‌లు, సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటికీ అందుతాయని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద కొత్తగా మంజూరైన 104 పింఛన్‌లను ఎమ్మెల్యే చింతల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి నేరుగా దళారులు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజలకు ఏ ప్రభుత్వం వలన మేలు జరుగుతుందో ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్ మంజూరు అవుతుందని, అర్హులైన వారు వలంటీర్ల ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, శ్రీధర్‌రాయల్, అబ్దుల్ కలీమ్, మహబూబ్‌బాషా, నరసింహులు, వెంకట్రమణ, కిరణ్ కుమార్, రఘు, రవి, షాహెద్, రవీంద్రారెడ్డి, శివారెడ్డి, సురేష్ రెడ్డి, ఓరుగంటి రమేష్, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వస్తే వలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తాడు

గుర్రంకొండ : చంద్రబాబు నాయుడు అధికారంలోకివస్తే వలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తాడని, ఆయన హాయం ఒక్కరికైనా రూ.10 వేల పింఛన్ ఇచ్చారా అంటూ పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. అలాగే స్థానిక మండలపరిషత్ కార్యాలయం ఎదుట రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రవినాయక్, జెడ్పీటీసీ సర్రీున్ ముక్తియార్, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, సింగిల్‌విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎల్విరమణ, రెడ్డెమ్మకొండ చైర్మన్,సభ్యులు నరసింహారెడ్డి, మల్లెలవెంకటేష్, మధు, వైస్ ఎంపీపీ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ములకలచెరువు : మండలంలోని బురకాయలకోటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గోపాల్‌రెడ్డిపై ఇటీవల దాడి జరిగి గాయపడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి శుక్రవారం గోపాల్‌రెడ్డిని పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు గాండ్ల క్రిష్ణమూర్తిని కూడా పరామర్శించారు. ఆర్టీసీ బస్సులన్నీ బస్టాండ్‌కు రాకుండా బైపాస్‌లో వెళుతున్నందున ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారని పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సమస్యపై స్పందించిన ఆయన తక్షణం మదనపల్లి వన్ డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సులు బస్టాండ్ మీదుగా నడిచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట సర్పంచ్ వై.విజయమ్మ, ఉప సర్పంచ్ మహబూబ్‌బాషా, నాయకులు రవిశేఖర్‌రెడ్డి, ఫకృద్దీన్, జేసీబీ మంజునాథ్, విజయకుమార్ రాజు తదితరులు ఉన్నారు.

నేడు ఇంటి పట్టాల పంపిణీ

పీలేరు : ప్లాట్ల కేటాయింపునకు గత నెల 23న జరిగిన లక్కీడిప్ కార్యక్రమానికి గైర్హాజరైన లబ్ధిదారులకు శనివారం ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ధనుంజయలు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు లక్కీడిప్ ద్వారా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందని, సాయంత్రం 4 గంటలకు పట్టాలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ములకలచెరువు: ప్రమాదంలో గాయపడిన ఒక వ్యక్తికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును వేపూరికోట సర్పంచ్ సునీత శుక్రవారం బాధితుడికి అందజేశారు. పెద్దపల్లికి చెందిన ఆదినారాయణ ప్రమాదంలో గాయపడడంతో ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డిని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే రూ. 2.70 లక్షలు మంజూరు చేయించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, భయ్యా రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ డిపోగా తీర్చిదిద్దాలి



క్యాష్ అవార్డు అందజేస్తున్న డీఎం వెంకటరమణారెడ్డి

మదనపల్లె సిటీ : మదనపల్లె ఆర్టీసీ వన్ డిపోను ఆదర్శ డిపోగా తీర్చిదిద్దాలని డీఎం మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగులకు క్యాష్ అవార్డులను అందజేశారు. డీఎం మాట్లాడుతూ జిల్లాలో ఈపీకే, ఓఆర్‌లో డిపో మొదటి స్థానం నిలిచిందన్నారు. కెఎంపీఎల్‌లో జోన్‌లో రెండో స్థానం నిలిచిందన్నారు. ఆంగ్ల సంవత్సరాదికి హార్సిలీహిల్స్, మల్లయ్యకొండకు ప్రత్యేక సర్వీసులు నడపడం వల్ల మంచి ఆదాయం వచ్చిందన్నారు. సిబ్బంది సహకారంతో డిపోకు మంచి పేరు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆదాయం పెంచేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. డిసెంబర్ నెలకు గ్యారేజ్‌కు సంబంధించి నాగరాజ, బెస్ట్ కెఎంపీఎల్ డ్రైవర్ ఎం.ఆర్.కృష్ణ, ఎస్.జడ్.బాబు, బెస్ట్ మెకానిక్ ఎస్.ఆర్.బాబా, బెస్ట్ కోచ్ బిల్డర్ జగదీష్, ట్రాఫిక్ బెస్ట్ ఏడీసీ శ్రీనివాసులు, సూపర్‌లగ్జరీలో డ్రైవర్ నాగరాజు, ఎక్స్‌ప్రెస్‌లో ఈపీకె అధికంగా సాధించిన కండక్టర్ నాగరాజు, పల్లెవెలుగులో అరుణకుమారిలకు క్యాష్ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎం.ఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

- దీర్ఘకాలిక జబ్బులకు మెరుగైన వైద్య సేవలు
- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యనిర్వహణాధికారి బాలాజి



వైద్యాధికారులతో మాట్లాడుతున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సీఈఓ బాలాజి

కేవీపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యనిర్వహణాధికారి డి.కె. బాలాజి అన్నారు. శుక్రవారం మండలంలోని తువ్వపల్లెలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే జరిగిన విధానం అడిగి తెలుసుకున్నారు. సర్వేలో గుర్తించిన వ్యాధిగ్రస్తుల తోపాటు కొత్తవారు వైద్య శిబిరానికి వచ్చినా వైద్యసేవలు అందించి నమోదు చేయాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదన్నారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 8 మందిని ఉన్నత ఆస్పత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కొండయ్య, ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్, డీఐవో డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ పావనగౌరి, డాక్టర్ హరి, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, హెచ్ఈ మహమ్మద్‌రఫీ, నాయకులు గజ్జెల శీనరెడ్డి, ఆనంద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యశ్రీ సీఈఓ డీకే బాలాజీ అన్నారు. మండలంలోని కలికిరి-1 సచివాలయం పరిధిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యసదుపాయాలను ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అనంతరం శిబిరంలో రిజిస్ట్రేషన్, కేస్ సీట్ డౌన్‌లోడ్, హాజరైన స్పెషలిస్టు వైద్యుల వివరాలను విచారించారు. ఏ శిబిరంలో మొత్తం 314 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ కొండయ్య, డీపీఎంఒ డాక్టర్ లోకవర్ధన్, ఎంపీడీఓ గంగయ్య, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

వాల్మీకిపురం : పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ కేశవ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాల్మీకిపురం సచివాలయం2 ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నీళ్ళభాస్కర్, శ్రీధర్‌రాయల్, ఎంపిడివో షబ్బీర్ అహ్మద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలపాలిట వరం జగనన్న సురక్ష

తంబళ్లపల్లె : రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ నిరుపేదల పాలిట వరమని సర్పంచులు శ్యామలమ్మ,జ్యోతి, ఎంపీటీసీ మహేష్ తెలిపారు. శుక్రవారం కన్నెమడుగు ఆరోగ్య ఉపకేంద్రంలో 2వ విడత జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు మునికుమర్, తేజశ్విలు పలు రక్తల పరీక్షలతో వైద్యచికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, నాయకులు కోటిరెడ్డి, రామశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం : జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు జమున తెలిపారు. శుక్రవారం స్థానిక మినికి సచివాలయంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని అవసరమైన మేరకు వైద్య సేవలను అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ నందరెడ్డి, బీసీ నాయకులు గెవన్న, రాధారెడ్డి, సుబోస్, ఎస్సీసెల్ కృష్ణప్ప, శివ, ఎంపీడీవో నారాయణస్వామి, డీటీ శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ లీలా, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటివద్దకే వైద్యసేవలు

మదనపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఇంటివద్దకే వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీడీఓ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డివారిపల్లె జెడ్పీహైస్కూల్‌లో జగనన్న సురక్ష-2 కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.

రైతులకు అందుబాటులోకి దారి సౌకర్యం

కలికిరి : మండలంలోని గుట్టపాళెం పంచాయతీ పరిధిలోని దిగువ కంభంవారిపల్లి వద్ద డీకేవారిపల్లి, మూరేవాండ్లపల్లి, నడిమికంభంవారిపల్లి, యల్లంపల్లి గ్రామాలకు చెందిన రైతులు పొలాలకు దారి లేకుండా ముళ్ళపొదలతో నిండుకుంది. గత నెలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రైతులు సమస్యను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ద్వారకనాథరెడ్డి సుమారు కిలో మీటరు వరకు దారి సౌకర్యం, దారికి మట్టితరలించి రైతులకు అనువుగా ఏర్పాటు చేశారు.

గాలికుంటువ్యాధి నివారణకు ఉచిత టీకాలు

కలకడ : పశువులకు గాలికుంటువ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ఉచిత టీకాలను అందజేస్తోందని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎర్రకోటపల్లె పశువైద్యశాల అధికారి డాక్టర్ తేజకళ్యాణ్ కోరారు. శుక్రవారం మండలంలోని యల్లంకివారిపల్లె పశువులను పరిశీలించి టీకాలు వేశారు

రాయితీ పశుగ్రాస విత్తనాలు పంపిణీ

కలికిరి: పాడి రైతులకు ప్రభుత్వం సరఫరా చేసిన గడ్డి విత్తనాలను గుట్టపాళెం రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఏడీఏ వెంకటమునినాయుడు మాట్లాడుతూ మండలానికి 13 టన్నుల పశుగ్రాస విత్తనాలు మంజూరయ్యాయని తెలిపారు.